సాక్షి

చీరాల సుబ్రమణ్యం

కోర్టు ఆవరణ అంతా జనంతో కిటకిట లాడుతున్నది. అందరూ తీర్పు కోసం ఆత్రతతో ఎదురు చూస్తున్నారు. హాలులో కూర్చుని ఉన్న కొద్ది మంది కిటికీ లోంచి కనిపిస్తున్న జనం వైపు విజయగర్వంతో చూస్తున్నారు. కేసులో ఉన్న ఆసక్తి కొద్దీ ఉన్న పనులన్నీ పక్కకు నెట్టి ముందుగా హాజరైన వాళ్ళు మాత్రం హాలులో కూర్చోగలిగారు.

క్షణ క్షణానికి పెరుగుతున్న ఉత్సుకతతో అక్కడున్న వాళ్ళంతా అదో విధమైన ఉద్వేగంతో ఉన్నారు.

"ఆర్డర్, ఆర్డర్!" అన సందోహంలో జడ్జి హేమలత మాటలు సరిగ్గా వినిపించడం లేదు.

రెండు నిమిషాల్లో హాలంతా నిశ్శబ్దమయింది. బయట కలకలం మాత్రం తగ్గలేదు.

గోల్డ్ ఫ్రేమ్ కళ్ళద్దాలు తీసి తుడుచుకుంటూ ముద్దాయి వైపు చూసింది హేమలత—బోనులో ఉన్న ముద్దాయి కరుణాకర్ నెర్రి చూపులు చూస్తున్నాడు.

కరుణాకర్ నీదనుంచి తన ముందున్న కాగితాల మీదకు దృష్టి మారుస్తూ గొంతు సవరించుకుంది. "ఈ కేసులో వాదప్రతివాదనలూ, సాక్ష్యధారాలూ పరిశీలించిన మీదట..."

"యువరానర్!"

జస్టిస్ హేమలతతో పాటు హాలులో ఉన్న జనమంతా ఆశ్చర్యంగా ఆ మాటలు వినిపించిన వైపు చూశారు.

"యువరానర్! ఈ కేసులో వాద ప్రతివాదనలూ, సాక్ష్యధారాలూ పరిశీలించడం పూర్తవలేదని నేను కోర్టు వారికి మనవి చేస్తున్నాను." జడ్జి ముందు బల్లమీదున్న ఎగ్జిబిట్లలో ఒకటైన హత్యాయుధం కత్తి కోర్టు హాలంతా కలియ జూస్తూ చెప్పసాగింది. "నే నీ కేసుకు ప్రత్యక్ష సాక్షిని కనక సాక్ష్య నివ్వడానికి అనుమతి కోరుతున్నాను."

హేమలత కళ్ళప్పగించి ఆశ్చర్యంగా చూస్తూ, "ప్రొసీడ్" అంది.

"యువరానర్, నేను సంగమేశ్వరరావ్ కుటుంబ సభ్యుణ్ణి కాకపోయినప్పటికీ, గత ముప్పై ఏళ్ళుగా అతనింట్లోనే ఉంటున్నాను. సంగమేశ్వరరావ్ హనీమూన్ యాత్రలో నన్ను హాంగ్‌కాంగ్‌లో కొన్నాడు. అప్పటినుండి నే నతని దగ్గరే ఉంటున్నాను."

"అబ్జెక్షన్, యువరానర్." పబ్లిక్ ప్రాసిక్యూటర్ కస్సుమంటూ లేచాడు. "సాక్షి అవసరం లేని కథలు చెబుతూ కేసును ప్రొలాంగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు స్పష్టంగా తెలుస్తున్నది." విచారణ పూర్తయి తీర్పు ఇచ్చే సమయానికి ఇదెక్కడి గోంతా బాబూ అన్నట్టుంది పి. పి. దొరబి.

"యువరానర్! నేను చెబుతున్నదంతా కేసుకు సంబంధించిన విషయమే నని చివరికి తేలుతుంది."

"అబ్జెక్షన్ ఓవర్ రూల్డ్."

"థాంక్యూ, యువరానర్. ఈ కేసులో ముద్దాయి కరుణాకర్ నిర్దోషి. సంగమేశ్వరరావే ఈ హత్యలు చేశాడు."

"వివరంగా చెప్పు."

హత్యాయుధం గొంతు సవరించుకుంది. కోర్టు హాలంతా కలియ జూస్తూ చెప్పటం మొదలు పెట్టింది.

24—11—82

"అసలు వా డే ఎత్తు మీద ఉన్నాడో అర్థం కాకుండా ఉంది." పాలోచనగా అన్నాడు పరమశివం

"వా డే ఎత్తుమీద ఉన్నప్పటికీ, మన మీ అవకాశాన్ని తెలివిగా ఉపయోగించుకోవాలి. ఈ సంగమేశ్వరరావ్ తెలివి ముందు వా డెందుకూ కొరగాకుండా పోవాలి."

"నిజమే. కానీ జనమంతా వాడి వైపే మొగ్గు చూపుతున్నారే—మీ రేమైనా అనండి—ప్రజల్లో వాడు సంపాదించిన మంచి పేరు ముందు మీ బుద్ధి బలం బలాదూర్." త్యాగరాజు మధ్యలోనే అందుకున్నాడు.

అక్కడో రహస్య సమావేశం జరుగుతున్నది. రాబోయే ఎన్నికలలో ప్రత్యర్థి కరుణాకర్‌ను చిత్తుగా వోడించడానికి అక్కడున్న రాజకీయ నాయకులు ఒక పథకం రూపొందిస్తున్నారు. అయితే వారి ప్రస్తుత సమస్య వేరు. అది తెలుసుకోవాలంటే కొద్దిగా వెనక్కు వెళ్ళాలి.

సంగమేశ్వరరావ్ ఒక గొప్ప రాజకీయ నాయకుడు పదిహేనేళ్ళుగా తన నియోజక వర్గాన్ని ఏక చత్రాధిపత్యంగా పాలిస్తున్నాడు. ఇప్పటి వరకూ ప్రతిసారీ పూర్తి మెజారిటీతో ఎన్నికవుతూ వచ్చాడు. కానీ ఈ సారి పరిస్థితి తారుమారైంది. జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన కరుణాకర్ అదే ప్రజల కోరిక మీద నామినేషన్ పడేశాడు. నిజానికి ప్రజాభిప్రాయం అనేకంటే ఉద్దేశ పూర్వకంగానే నామినేషన్ వేశాడని చెప్పుకోవాలి. కారణం—పదిహేనేళ్ళుగా సంగమేశ్వరరావ్‌కి సరైన ప్రత్యర్థి లేకపోవడమే. తనతో పోటీ చేసిన ప్రతి వాణ్ణి నిర్దాక్షిణ్యంగా సంగమేశ్వరరావ్ నాశనం చేశాడని కరుణాకర్ అభిప్రాయం. అతనిలో పంతం పెరిగింది. అందుకే ఈ సారి తనుకూడా పోటీ చేశాడు.

మరుసటి రోజు జరుగబోతున్న బహిరంగ సభకు మంత్రిగారు వస్తున్నారు. సంగమేశ్వరరావ్ మంత్రి గారి పార్టీ. కానీ అదే మంత్రిగారికి, కరుణాకర్‌కి బంధుత్వం ఉంది. ఏదో మంత్రిగా రొచ్చే సమయానికి చుట్టపు చూపుగా వచ్చి పలకరించి వెళతాడనుకున్న కరుణాకర్ ఆయన రాకకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ, ప్రత్యేకమైన శ్రద్ధ చూపించడమే సంగమేశ్వరరావ్‌కి అంతుపట్టని విషయం.

ఎవరిపాటికి వారే ఆలోచిస్తూ కూర్చున్నారు. నిమిషాలు దొర్లిపోతున్నాయి.

"కరెక్ట్!" ఒక నిర్ణయానికి వచ్చినవాడిలా సంగమేశ్వర్‌రావ్ తల పంకిస్తూ అన్నాడు. "కరుణాకర్‌కు, మంత్రిగారికి బంధుత్వ మున్న మాట నిజమే కానీ, వాళ్ళ పార్టీలు వేరు. ప్రతిపక్షం పార్టీ మనిషి—ఎంత బంధువైనా మంత్రికి స్వాగతం చెప్పడానికి ఇంత హైరానా పడుతున్నప్పుడు నేనా చాయలకే పోకుండా ఉంటే ...!"

"బ్రహ్మాండం! అద్భుతం ...! గొర్రెల మందలాంటి ఈ జనానికి కరుణాకర్ మీదున్న విశ్వాసం తగ్గుతుంది. కరుణాకర్‌ను మంత్రిగారు కొనేశారేమోనన్న అనుమానం ప్రజలలో బాగా పెరిగిపోతుంది. ఆ దెబ్బ నుండి కోలుకోవాలంటే కరుణాకర్‌కు మళ్ళీ



ఈసారి వచ్చే ఎన్నికలే గతి." పరమశివం తెగ సంబర పడిపోయాడు సంగమేశ్వరరావ్ తెలివికి.

త్యాగరాజు మవునంగా కూర్చున్నాడు.

"రాజా! నీ ఉద్దేశ లేమిటి?" త్యాగరాజు మవునంగా ఉన్నాడంటే ఏదో ఆలోచిస్తున్నాడని సంగమేశ్వరరావ్‌కి తెలుసు.

"మీ ఆలోచన బాగానే ఉంది కానీ, మంత్రి గారికి కోపం వస్తే..." త్యాగరాజు తన అనుమానం వెలిబుచ్చాడు.

త్యాగరాజు వైపు మెచ్చుకోలుగా చూస్తూ, "పర్వాలేదు. నే నాయన్ను రహస్యంగా కలిసి విషయం వివరిస్తాను" అన్నాడు సంగమేశ్వరరావ్.

సంగమేశ్వరరావ్‌కి పరమశివం కంటే త్యాగరాజు మీదే ఎక్కువ అభిమానం ఉంది. ప్రతి మాటకూ పరమశివంలా తందాన తాన అంటూ వంత పాడకుండా ఆ విషయంలో లోతుపాతులు ఆలోచిస్తాడు త్యాగరాజు.

● ● ●

సంగమేశ్వరరావ్ ప్లాన్ తు. చ. తప్పకుండా అమలు జరపడం, వూహించిన విధంగానే ప్రజలు సందిగ్ధావస్థలో పడటం జరిగింది. జరిగిన సంఘటనను సింహావలోకనం చేసుకున్న కరుణాకర్ తిరిగి ప్రజా విశ్వాసాన్ని పొందడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు.

● ● ●

"సాక్సెస్ ... గ్రాండ్ సాక్సెస్ ..." పరమశివానికి తాగిన మైకంలో మాటలు ముద్దగా వస్తున్నాయి.

బల్లమీద పీటర్ స్కాట్ బాటిల్, రంగుద్రవాల గ్లాసులు, జీడిపప్పు, కోడిమాంసం ఉన్నాయి. అప్పటికే ఒక పుల్ పూర్తయింది.

"హనుమంతుడి ముందు కుప్పిగంతులా?" కళ్ళు నిషాతో మూత పడిపోతుంటే సంగమేశ్వరరావ్ తగ్గుతున్న హుషారును మరో పెగ్గుతో కొని తెచ్చుకోవాలని ఆరాటపడుతున్నాడు.

త్యాగరాజుమాత్రం ఎంత తాగినా అణుమాత్రం చలించకుండా మవునంగా ఉన్నాడు.

త్యాగరాజు భుజం చుట్టూ చేతులు వేస్తూ, "ఏమి టాలోచిస్తున్నావు, రాజా?" అంటూ అప్యాయంగా అడిగాడు సంగమేశ్వరరావ్.

"మన ప్లాన్ బాగానే పారింది. కానీ కరుణాకర్‌ను ఒడించడాని కిది పరిపోదేమో వని ..."

"ఏమిటయ్యా వీ అనుమానం? జయం మనదే. మనం గెలిచి తీరుతాం." పరమశివం తల ముందుకు వాలిపోతున్నది.

"శివం — నువ్వూరుకో!" పరమశివాన్ని విసుక్కుంటూ, "అయితే ఏం చేద్దా మంటావు, రాజా?" అని అడిగాడు సంగమేశ్వరరావ్.

"అదే ఆలోచిస్తున్నాను."

నిమిషాలు గడుస్తున్నాయి. ఇంతలో పక్క గదిలోంచి భళ్ళున శబ్దం విన్పించింది. అక్కడున్న వాళ్ళంతా ఉలిక్కిపడుతూ లేచారు ఆ శబ్దానికి. అందరికన్నా ముందుగా తేరుకున్న త్యాగరాజు ఒక్క ఉదుటున పక్క గదిలోకి పరుగెత్తాడు.

అక్కడో వ్యక్తి హడావిడిగా తలుపులు తెరవడానికి ప్రయత్నం చేస్తున్నాడు.

అప్పటికే అక్కడికి చేరుకున్న త్యాగరాజు అతన్ని రెండు చేతులతో గట్టిగా పట్టుకున్నాడు. ఆ వ్యక్తి ఎంత పెనుగులాడినా త్యాగరాజు పట్టు పడలేదు.

● ● ● ●

"మవ్వు కరుణాకర్ తమ్ముడివి కదూ!" పరీక్షగా చూస్తూ అడిగాడు త్యాగరాజు.

. . . . . .

సంగమేశ్వరరావ్ అపహవంగా అటూ ఇటూ కదిలాడు. ఎన్ని ప్రశ్నలు వేసినా మవునమే సమాధానమైంది.

అతణ్ణి ఒక కుర్చీకి కట్టేశారు. చిరిగి పీలికలైన చొక్కాలోంచి కొరడా దెబ్బలు స్పష్టంగా కనపడుతున్నాయి. మనిషి మాంసం ముద్దగా మారటానికెంతోసేపు పట్టదు అన్పిస్తున్నది.

"చెప్పరా, రాస్కెల్ ..." మరో రెండు కొరడా దెబ్బలు పడ్డాయి. సంగమేశ్వరరావ్ చేతిలో కొరడా ఆకలిగా చూస్తున్నది అతని వైపు.

వీరపంతో కళ్ళు మూతలు పడుతుంటే, వోరు విప్పాడు తను.

"దాహం ..."

"వీడెవడో తెలిసేంతవరకు పచ్చి మంచినీళ్ళు కూడా ఇవ్వద్దు" అన్నాడు పరమశివం.

అప్పటికి ముగ్గురికీ నిషా పూర్తిగా దిగిపోయింది.

"రాజా! ఇతనికి మంచినీళ్ళివ్వు."

త్యాగరాజు తెచ్చిన చల్లటి నీళ్ళు తాగగానే అతని ముఖం కొద్దిగా తెప్పరిల్లింది.

సంగమేశ్వరరావ్ అతని ముందు కొక కుర్చీ లాక్కుంటూ, "ఇప్పుడు చెప్పు" అన్నాడు.

"త్యాగరాజు చెప్పింది నిజమే. నేను కరుణాకర్ తమ్ముణ్ణె."

"నీ పేరు..."

"దయానంద్."

"ఎవరు పంపారు నిన్నిక్కడకు? కరుణాకరా?"

"కాదు, నేనే వచ్చాను."

"ఎందుకు?"

" . . . . "

"సమాధానం చెప్పాలి." సంగమేశ్వరరావ్ కొరడా పైకి ఎత్తాడు.

"చెపుతాను." దయానంద్ కళ్ళలో భయం స్పష్టంగా కనిపిస్తున్నది. "మా అన్నయ్య అమా

యకుడు. ఉన్న ఆస్తితో హాయిగా కాలం గడపకుండా ప్రజాసేవ, ప్రజాసేవ అంటూ రాజకీయాల్లోకి దిగాడు. ఈ ప్రజల్ని గుడ్డిగా నమ్మిన అన్నయ్య ఎన్నికల్లో వోడిపోతే ఎంతో దిగజారిపోతాడు, మానసికంగా కోలుకోలేని దెబ్బ తింటాడు."

"అయితే నీ కిక్కడేం పని?" మధ్యలోనే అడ్డు పడ్డాడు పరమశివం.

"బంధుప్రీతి ఉన్నప్పటికీ మంత్రిగారి విషయంలో అంత శ్రద్ధ చూపించ వద్దని అన్నయ్యను వేవెంతో హెచ్చరించాను. కానీ తనకు ఎంత తోస్తే అంత చేస్తా డాయన. ఎవరెన్ని చెప్పినా వినడు." మోకాలు పవరించుకుంటూ చెప్పాడు దయానంద్. రూమ్ మధ్యలో ఉన్న టీపాయ్‌ని చూడకుండా తన్నడంతో దానిమీదున్న గ్లాసు కిందపడి శబ్దమయింది. అందుకే దొరికిపోయాడు. మోకాలుకు చిన్న గాయమయింది. పరమశివం వైపు నిరసనగా చూస్తూ మళ్ళీ చెప్పసాగాడు దయానంద్. "అన్నయ్య చేసిన తెలివితక్కువ పనికి ప్రజల్లో అప్పుడే కలవరం బయలుదేరింది. తన మీద విశ్వాసం కొంత సడలింది. ఇహ లాభం లేదని, మీ ఎత్తులు ఎప్పటి కప్పుడు తెలుసుకుని పై ఎత్తులు వేసి అన్నయ్య నెలాగైనా గెలిపించాలని ధైర్యం చేసి నిన్నటి నుంచి మిమ్మల్ని గమనిస్తున్నాను."

కుర్చీలో వెనక్కు వాలుతూ "వెరీగుడ్! సోదర ప్రేమంటే అలా ఉండాలి" అన్నాడు సంగమేశ్వరరావ్.

సంగమేశ్వరరావ్ ఆలోచనలకు అంతరాయం కలిగించటం ఇష్టంలేక మిగిలిన వాళ్ళు గూడా ఎవరి ఆలోచనలలో వాళ్ళు ఉండిపోయారు.

ఒకటి ... రెండు ... మూడు నిముషాలు గడుస్తున్నాయి. త్యాగరాజు రిస్ట్ వాచీకేసి చూశాడు.

పది నిముషాలు గడిచాయి. మిగిలిన వాళ్ళు అంత కంతకూ పెరుగుతున్న ఆత్రతతో ఎదురుచూస్తున్నారు.

"ఇతన్నేం చేద్దామంటారు?" పరమశివం సహనాన్ని కోల్పోయాడు. "నాలుగు తన్ని తగలేస్తేసరి" తిరిగి తనే అన్నాడు.

సంగమేశ్వరరావ్ సాలోచనగా పరమశివం వైపు చూశాడు. కళ్ళు ఎర్రగా అగ్ని గోళాల్లా మెరుస్తున్నాయి. గంభీరంగా ఉన్న ముఖం వాతావరణంలో భయాన్ని సృష్టిస్తున్నది.

సంగమేశ్వరరావ్ చూపుతో చూపు కలపలేక పరమశివం తల తిప్పుకున్నాడు. ఏదో ఘాతుకం జరుగబోతోందని అనుకున్నాడు.

పరమశివం మీంచి దయానంద్ వైపు దృష్టి మారుస్తూ, బురాజా! శేఖర్‌కు ఫోన్ చేయి. పెళ్ళికి ఒప్పుకున్నానని చెప్పు" అన్నాడు సంగమేశ్వరరావ్ త్యాగరాజుతో.

త్యాగరాజు అతని ముఖంలో ఏదో వెదుకుతున్నవాడిలా చూసి అర్థమైం దన్నట్టు తలూపి వెళ్ళిపోయాడు.

● ● ● ●

ఇక్కడ సంగమేశ్వరావ్ కుటుంబం గురించి కొంత తెలుసుకోవాలి.

సంగమేశ్వరరావ్‌కి ఇద్దరు కొడుకులు. పెద్దవాడు శేఖర్ బి. కామ్. పాసై ఇక చదివే ఆసక్తి లేక ఆగిపోయాడు. రెండవవాడు రవి. మెడిసిన్ చదువుతున్నాడు. కాలేజీలో చదువుతున్నప్పుడు శేఖర్ క్లాస్‌మేటు పరిమళను ప్రేమించాడు. హరిజనుల పిల్లను కోడలుగా అంగీకరించడానికి సంగమేశ్వరరావ్ ఇష్టపడలేదు. తండ్రిమీద అలిగిన శేఖర్ ఆ పూర్ణానే ఒక హోటల్‌లో రూమ్ తీసుకుని ఉంటున్నాడు. ఏదైనా ఉద్యోగం రాగానే పరిమళను పెళ్ళి చేసుకోవాలని అతని ఉద్దేశం.

"దాన్ని చేసుకుంటా నంటావ్!" కత్తితో యాపిల్‌ని రెండుగా కోస్తూ అన్నాడు సంగమేశ్వరరావ్.

శేఖర్ ఒక నిమిషం పాటు ఆశ్చర్య పోయాడు. అతని కంతా వింతగా ఉంది. తండ్రి పెళ్ళికి ఒప్పుకున్నట్టు త్యాగరాజు ఫోనులో చెప్పాడు. కానీ ఇక్కడ పరిస్థితి వేరుగా ఉంది.

"ఇది అడగడానికేనా పన్ను పిలిపించింది?"

"ఎ. . ."

"ఎవరో అడిగారు కనక చెబుతున్నా. ఆరు నూరైనా నూరు ఆరైనా పరిమళనే చేసుకుంటాను. ఎవరడ్డు పడినా ఆగను." ఆవేశంగా అన్నాడు శేఖర్.

ఏపిల్‌ను ముక్కలుగా కోస్తున్న సంగమేశ్వరరావ్ ముఖంలో ఏదో అనూహ్యమైన భావం కదులుతున్నది. చేతులు కదులుతున్నాయనే కంటే వణుకుతున్నాయంటే బాగుంటుంది. కణతల దగ్గర నరాలు

ఇది అసాధ్యం కాదు . . .

మనకు ఏ కొరత ఉన్నా నిరాశావాదుల లేమి లేదు. నిస్పృహతో మాట్లాడేవారి కరువు లేదు. నిర్మాణాత్మకం కాని విమర్శలో నిమగ్నమయ్యే వారి సంఖ్య అధికం. 'విమర్శ మన దేశంలో ఒక పరిశ్రమ' అని చాలా సంవత్సరాల క్రిందట జవహర్లాల్ అన్నాడు. 'అయ్యో! ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.' నిత్య జీవితావసర వస్తువులు అందుబాటులో లేవు. నిరుద్యోగం వికటాట్టహాసం చేస్తున్నది. నిలువ నీడలేదు. దారిద్ర్యరేఖ దిగువన ఉన్నవారి సంఖ్య పెరిగిపోతున్నది. ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నది. విద్యా సంస్థలలో, వైద్యశాలలలో, రైళ్లలో, బస్సుల్లో నిల్చోవడానికయినా స్థలం లేదు' అంటూ నిరాశా నిస్పృహలతో కుమిలిపోతూ, పొరుగున ఉన్నవారికి సైతం పిరికితనం నూరిపోస్తూ, జీవితాన్ని భయంకరంగా చిత్రించుకునేవారు మన మధ్య అనేకు లున్నారు.

ఈ అనేకులలో మీ రొకరు కాకండి.
జీవితం అందమైనది.
సమస్యలు, సమరం జీవితంలో సహజమే—
'అడ్డంకులన్నిటిని అధిగమించగలం'
అని వివేకానందుడి వాణి మారుమ్రోగింది
ఈనాటి జీవిత సమస్యలను పరిష్కరించడం,
అధిగమించడం అసాధ్యం కాదు.
సమస్యలను అధిగమించడానికి, నిరాశా నిస్పృహలను
దూరం చేయడానికి
కుటుంబ నియంత్రణ, సంక్షేమ విధానం
సులువైన మార్గం . . . . . .

రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

DIPR 28673/C3 Advt. 82

ఉబికాయి.

త్యాగరాజు వూపిరి బిగబట్టి జరగబోయే ఘోరాన్ని వూహించుకుంటూ చూస్తున్నాడు.

టిక్, టిక్ మంటున్న గోడ గడియారం శబ్దం అపలే గంభీరంగా ఉన్న వాతావరణంలో అదో విధమైన భయాన్ని సృష్టిస్తున్నది.

ఇచూడు, వాయవా, శేఖర్! రోజు రోజుకూ వాకు దేశసేవ మీద, ప్రజాసేవ మీద ఆసక్తి పెరిగిపోతున్నది. ఈ రెండూ చేయాలంటే రాజకీయ నాయకుడికి కాని సాధ్యం కాదు. రాజకీయాల్లో చెగ్గాలంటే పరువు ప్రతిష్ఠల్లో ఎటువంటి మచ్చా ఉండకూడదు. అందుకవి..." చివరి ఏపిల్ ముక్కను టేబిల్ మీద పెడుతూ పైకి లేచాడు సంగమేశ్వరరావ్. చేతులూ, కాళ్ళూ విపరీతంగా వణుకుతుండగా ఒక్కో అడుగు శేఖర్ వైపు వేయసాగాడు.

జరగబోతున్నదేమిటో అర్థంకాని శేఖర్ కంగారుగా లేచినిలబడ్డాడు. అప్పటికే శేఖర్‌ను చేరిన సంగమేశ్వరరావ్ చేయి వేగంగా ముందుకు కదిలింది.

శేఖర్ ఆశ్చర్యం నుండి తేరుకోక ముందే మరో పోటు! కత్తిపోట్ల కన్నా తన తండ్రే తనను హత్య చేస్తున్నాడన్న షాక్‌కే శేఖర్ ప్రాణం పోయింది. అతను కుప్పలా తండ్రి పాదాల మీద కూలిపోయాడు. ఆ ఘోరాన్ని చూడలేక వాతావరణం ఒక్కసారిగా స్తబ్ధమయింది.

సంగమేశ్వరరావ్ మొహంలో కరడు గట్టిన కరకుదనం స్పష్టంగా కవిపిస్తున్నది. శేఖర్ శరీరాన్ని కాళ్ళతో తోసేస్తూ ఇంకరాజా! దయానంద్ పని చూద్దాం పద" అన్నాడు.

వాళ్ళిద్దరూ దయానంద్ ఉన్న గదిలోకి వెళ్ళారు.

సంగమేశ్వరరావ్ చేతిలో రెండడుగుల ఇనుప రాడ్ ఉంది.

ఒకటే దెబ్బ—బలమైన దెబ్బ—దయానంద్ తల రెండయింది.

● ● ● ●

ఇతరవాతేం జరిగింది?" కథ చెప్పటం ఆపిన కత్తివి హెమలత ఆదుర్దాగా అడిగింది.

ఇశేఖర్‌ను చంపిన కత్తి మీద దయానంద్ వేలి ముద్రలు పృష్టించాడు సంగమేశ్వరరావ్, తనను హత్య చేయడానికి కరుణాకర్ దయానంద్‌ను పంపినట్టు. అయితే ప్రమాదవశాత్తు శేఖర్ హత్య జరిగినట్టూ ప్రచారం చేశాడు."

ఇమరి దయానంద్ హత్య..."

ఇచాలా అమాయకంగా అడిగారు, మేడమ్. ఆత్మ సంరక్షణార్థం ఎంతమందిని చంపినా న్యాయమేనని మీ మనుషుల్లో న్యాయాన్ని సృష్టించుకున్నారు కదా!"

జస్టిన్ హెమలతకు నమ్మకం చిక్కడం లేదు!

ఎంత పదవీ వ్యామోహమైనా—ప్చ్...ఏమో—తల అడ్డంగా ఆడిస్తూ ఇకన్నకొడుకును హత్య చేశాడంటే నమ్మ బుద్ధి కావడం లేదు" అంది.

ఇఆఁ అదీ అసలైన పాయింట్! అక్కడే ఉంది, మేడమ్, చిదంబర రహస్యం. రాజకీయాల్లో దిగక ముందు సంగమేశ్వరరావ్‌కి స్వాముల పిచ్చి ఉండేది. ఒక స్వామివారు అతనికి సంతాన యోగం లేదని చెప్పాడు. వెంటనే అనాథ శరణాలయం నుండి ఒక చక్కని కుర్రాణ్ణి తెచ్చుకుని శేఖర్ అన్న పేరుతో పెంచుకున్నారు సంగమేశ్వరరావ్ దంపతులు. తరవాత రెండేళ్ళకే రవి పుట్టడం, ఆ ఇల్లాలు పోవడం జరిగింది."

కోర్టులో జనమంతా ఒక్క నిమిషం పాటు షాక్ తిన్నట్టు అయిపోయారు.

ఇఅయితే శేఖర్ అనాథా!" హెమలత గొంతు బాధతో జీర పోయింది.

● ● ● ●

ఏమిటీ గందరగోళం! కత్తేమిటి, సాక్ష్యం చెప్పడమేమిటి అనుకుంటున్నారా? భగవంతు డున్నాడని మనం అనుకుంటున్నాము. నిజానికి ఉన్నాడో, లేదో! ఉన్నప్పటికీ కరుణాకర్ లాంటి అమాయకుల్నీ, సంగమేశ్వరరావ్ లాంటి తుచ్చుల్నీ పట్టించుకునే వ్యవధి ఆయన కుందో, లేదో! ఆయన కెన్ని వ్యాపారాలో ఎన్ని లావాదేవీలో! అందుకే ఈ రోజు సాక్ష్యాధారాలులేకుండా ఎందరో నేరాలుచేసి పెద్దమనుషుల్లా చెలామణి అవుతున్నారు. కాని వీళ్ళంతా ఒకవిషయం మరచిపోతున్నారు. ఒక హత్య జరిగిందంటే హత్యాయుధాన్ని మించిన సాక్ష్యం మరొకటి లేదు. 'ఆ హత్యాయుధానికే నోరు వచ్చి సాక్ష్యమివ్వ గలిగితే' అన్న చిలిపి వూహకు రూపకల్పనే ఈ పొంటసీ—రచయిత. ★

"ఛీ, పో! నీతో మేము ఆడుకోం నీ తలలో పేలున్నాయ్"
మీ పిల్లలను ఇలాంటి పరిస్థితులకు గురిచేయకండి. ఊనా వాడండి...
...పేలను అంతంచేస్తుంది. చుండును పోగొట్టుతుంది
ఊనా
పేనునాశక
సుగంధిత తైలం
ది వర్మా ఫార్మసీ, ప్రై. లి. పుణే-13

Tom & Bay 60/82-1

ప్రాతినిధ్యం లేని ప్రాంతాల్లో స్టాకిస్టుషిప్‌కుగాను ఎంక్వైరీలు కోరబడుతున్నవి.

రావూస్ క్లినిక్
టి.బి.రోడ్
తెనాలి
హస్తప్రయోగం, అంగం చిన్నదగుట
నరముల బలహీనత శీఘ్రస్కలనము,
సుఖవ్యాధులకు. పిచ్చి. మతిభ్రమలకు,
శాస్త్రీయచికిత్స, పోస్టుద్వారాచికిత్సకలదు.
స్వయంగా పరీక్షించి సలహాలు,
మందులు ఇవ్వగలము.
డా॥ పి. వి. కె. రావ్ B.A.,
సెక్స్ స్పెషలిస్టు, వైద్యవిద్వాన్, వైద్యాచార్య
ఫోన్స్: 700 లండ్ 1010
ఆయుర్వేద ఇంజెక్షన్లు విద్యుచ్ఛక్తి
పరికరములతో ప్రత్యేక చికిత్సకలదు.
SUVARNA